# పసిడివయసు

బండారు లక్ష్మి

"బంగారం పుట్టే జంబూ నదిలోని మట్టిని తెచ్చి సూర్యుని సానబట్టినపుడు రాలిన పొడితో ముద్ద కలిపి అమృతాన్ని చేతికి తడి చేసుకొని చేసేడమ్మా బ్రహ్మ-నా పసిడి తల్లిని" అత్తగారు మనుమరాల్ని ముద్దులాడుతుంటే మురిసి పోయింది కోడలు.

పంచకావ్యాలు చదివిన ఆ విదుషీమణి చేతుల్లో పంచకళ్యాణిలా ఎదిగింది పల్లవి.

"చదివిన పరీక్ష చదువు లేక చాలుగాని అనుభవాలను ఒడిలోనికి తెచ్చుకునే ముందు ఆ ప్రబంధాలను చూడమ్మా కొన్నాళ్ళు." ఎమ్.ఎ. చదువుతానంటున్న పల్లవిని పెళ్ళిదారికి మళ్ళించయత్నించింది నాయనమ్మ.

"నాకా పద్యాలు రావు బాబూ"

'ముఖం చిట్లించినా అందమే నా చిట్టి తల్లిది. అసలు అందమే పల్లవి!' అనుకొని మనసులోనే ఆనందపడింది.

"పటిక బెల్లం చప్పరించలేను బాబూ" అంటే నమ్ముతానులే. ఈ పద్యం చదువు-"

"ఆపురి బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞ మూర్తి...అలేఖ్య తనూ విలాసుడై"—శ్రావ్యంగా చదివింది పల్లవి.

"అతగాడి అందం చూసేవా పల్లవీ-మన్మథునిలా వున్నాడుట. చంద్రునిలా అందంగా మనసుకు ఆహ్లాదాన్నిస్తున్నాడట. అటువంటి అందగాడు! చిత్రకారుని కుంచె ఆ అందాన్ని చిత్రించలేక తత్తరపడుతుంటే కవుల కలాలు కలవరపడిపోతుంటే—

"నీ కెటువంటి మనోజ్ఞమూర్తి వస్తాడో-నా కళ్లారా మీ యిద్దర్నీ చూసి ఆనందంగా దీవించి..."

యిద్దరి కళ్ళముందు ఒకే మూర్తి సాక్షాత్కరించాడు.

పచ్చని ఛాయతో, నల్లని ఉంగరాల జుత్తుతో, వెడద రొమ్ముతో ఎత్తైన, బలిష్టమైన అందగాడు. చిరునవ్వు లొలక బోస్తూ చేతులు చాస్తున్నాడు. ఆ గాఢ పరిష్వంగం లోనించి, దాని తాలూకు పులకల్లోనించి తేరుకోడానికి చాలా సమయం పట్టింది పల్లవికి.

"ఎక్కడివాడో యక్షతనయేందు-జయంత-వసంత- కంతులన్-జక్కదనంబునన్ గెలువజాలెడువాడు .... రేపు వస్తాడటమ్మా నిన్ను చూసుకోడానికి." శుభవార్తను తెలియజేసింది నాయనమ్మ. రాత్రంతా మన్మథుని ఒడిలోనే గడిచిపోయింది పల్లవికి. తెల్లవారుఝామున నెలరాజు వెన్నెల కిరణాలు జోకొడుతుంటే సొమ్మసిలి నిద్రపోయింది పల్లవి.

పెళ్లి చూపుల కంటూ ప్రత్యేక ముస్తాబు ఏమీ లేదు. ఒళ్ళు తుడుచుకుంటూ అద్దంలో తన విగ్రహాన్ని చూసుకుంటుంటే అనిపించింది—

తిరుపతిలోని తిరుమలాంబికలా యిన్నాళ్లూ తన దమకొని పోషించి సంరక్షణ చేసిన తన శరీరం, యవ్వనం, యింకొకరికి యిచ్చెయ్యడానికి ఆరాటపడుతోంది. అందాలరాజు వస్తాడూ-మందార మాల వేస్తామా....గొంతులోనించి రాగం పురకలు వేస్తూ వస్తోంది. గళ సీమను చుట్టుకొని గుండెల మధ్య చిక్కుపడిపోయిన ముత్యాల సరం మీద పెళ్ళికొడుకు దృష్టి చిక్కడి పోయింది. బామ్మగారు మనుమరాలి క్కాబోయే వరుణ్ణి పరిశీలించి చూసింది. అందమైన నల్లటి జుట్టూ, మీసకట్టూ, ఒడ్డూ పొడుగూ వున్నవాడే.

పచ్చటి ఆ మొహం ఎందుకనో ఎర్రబడినట్టు కనిపించింది. "అతను బాయిలర్ యినస్పెక్టర్-ఆవిరి ఏదో మొహానికొట్టి కళ తగ్గింది. నాలుగురోజులలో మళ్ళీ-" నా కొడుకు అందం కూడా ఏమీ తీసిపోదు అన్నట్టుగా చెప్పింది ఆవిడ. ఆస్తికీ, అందానికీ, జీతానికీ లోటులేని ఆ సంబంధానికి వంక పెట్టలేక గిజగిజలాడి పోయింది బామ్మ. మనసులో ఏదో సంచలనం.

ఆనంద మానందమాయెనే, అని భజంత్రీలు వాయిస్తున్నా, తలంబ్రాలు ఒకరు పోసినవి మరొకరి నెత్తిమీదనుంచి ముత్యాల్లా జాలువారుతున్నా ఆ సంచలనం తగ్గనే లేదు. మల్లెపూలు మోటని విరజాజుల మాలతో జడనింపి పాము కుబుసంలాంటి తెల్ల చీరలో గదిలోకి పంపించారు పల్లవిని.

విరుస్తున్న మల్లెల పరిమళంతో



గదంతా మత్తుగా వుంది. పాల వెన్నెలలు వెదజల్లుతున్న గదిలో క్షీర సముద్రరాజతనయలాగ సోఫాలో చేరబడింది పల్లవి. అలసట వల్ల వెంటనే కునుకు పట్టింది.

"పల్లవీ నేన్నికు నచ్చావా?" చంద్ర శిలా వేదిక మీద సిగ్గుబరువుతో వంగిన మొహాన్ని పైకెత్తుతూ



అడిగాడు జయంత్. పచ్చటి ఆమె బుగ్గలు సిగ్గుతో గులాబిరంగులోకి మారిపోయినవి. ఎర్రని బుగ్గలపై ముద్దులు పెడుతూ ఆమె మొహాన్ని అపురూపంగా చేతుల్లోకి తీసుకొని మూసివున్న కనురెప్పలపై సున్నితంగా స్పృశించాడు పెదాలతో.

"చందమామ చూస్తున్నాడనా యింత సిగ్గు" రెండు చేతులతోనూ పూల చెండులా ఎత్తి పొదరింటిలో పూశయ్యపై పరుండబెట్టి మొహాన్ని గుండెలకేసి మోహావేశంతో అదుముతూ..చేతులతో..ఓహ్–ఇతనెంత శృంగార పారంగతుడు. ఈతని రసికతకు తన మనసు శరీరం గులాబీ పూల రేకుల్లా కరిగిపోయి అతనిలో కలిసిపోతుందేం. అతని వుంగరాల జుట్టులో చిక్కుపడిపోయిన ఆమె వ్రేళ్ళు ప్రేమ కెన్నో భాష్యాలు చెప్తూంటే తమకాన్ని పట్టలేక అతను-చటుక్కున మెలుకువ వచ్చింది పల్లవికి. అతడు సోఫాలో ఆ చివర కూర్చొని వున్నాడు. ఆమె పాదాలు అతని ఒడిలో వున్నాయి. అతని చేతులు పారాణితో ఆడుకుంటు న్నాయి.

'అతనలా ఎంత సేపట్నించి కూర్చున్నాడో. తన ముద్దు నిద్రకు నవ్వుకున్నాడో ఏమో!'


"సారీ" అంటూ చటుక్కున లేచి కూర్చుంది పల్లవి. పైటను సరి చేసుకుంది.

# కాలమ్ దాటని కథ

## లాటరీ టిక్కెట్

ఒక సాయంసమయంలో వ్యాహ్యాళికై బయటకు వెళ్తే ఎక్కడ చూసినా లాటరీ టిక్కెట్లు అమ్మే షాపులు. ఎందుకు ప్రజలు లాటరీ టిక్కెట్లు కొంటారా అని ఆలోచిస్తూ ముందుకు అడుగువేశాను. ఒక షాపు ముందు బోర్డు చూశాను. తన షాపులో ఇంతకుముందు కొన్నవాళ్ళకు లక్ష రూపాయిల ప్రైజులు వచ్చాయని వ్రాసివుంది దానిమీద. ఆ షాపులో ఎక్కడలేని రష్.

ఈ మోసపు ప్రపంచంలో స్వశక్తిమీద లక్షాధికారులము కాలేమని బహుశా ప్రజలకు అనుమానమేమో! కొంతసేపు నా గురించే నేను ఆలోచించాను. తను ఎంత కష్టపడ్డా, అంతే జీతం. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే, ఈ వచ్చే జీతం చాలదేమో అని అని పిస్తుంది. నాలోని ఆశ ఒక్కసారి పైకి విజృంభించింది. నేనూ ఆ షాపులో అడుగిడి, ఒక టిక్కెట్టు కొని, నా అదృష్టం మర్నాడు పేపరులో చూసుకోవచ్చని ఆలోచిస్తూ ఇంటికి చేరాను.




మర్నాడు ప్రొద్దునే లేచి పేపరులో చూసుకున్నాను. అంతే కళ్ళు తిరిగిపోయాయి. నాటిక్కెట్టుకు ఫస్ట్ ప్రైజు వచ్చింది. లక్షాధికారి నయ్యానని సంతోషం. ఆ డబ్బుతో ఏమి చేయాలని ఆలోచనలు మొదలు పెట్టాను. మొదట ఒక కొత్త స్కూటరు, ఒక కలర్ టి.వి. కొందామని తేల్చాను. వెంటనే అమలుపర్చాను కూడా. ఒకరోజు స్కూటరుమీద వెళ్తాంటే, ఎక్కడ చూసినా ఆటోలే. ఎన్నిసార్లు హారన్ కొడుతున్నా దారి ఇవ్వడంలేదు. ఇహ లాభంలేదని నేను "ప్రక్కకు తప్పుకోండ"ని అరవడం మొదలుపెట్టాను.

ఆ అరుపులు విన్న మా శ్రీమతి వచ్చి తట్టిలేపితే అప్పుడు తెలిసింది ఇదంతా కలని. దీనికంతా కారణం నేను కొన్న లాటరీ టిక్కెట్టని అనిపించింది. వెంటనే బజారుకెళ్ళి, అదృష్టం చూసుకుంటే-ఏముంది! ఏమీ రాలేదు. అప్పుడు తెలిసింది ప్రజలు లాటరీ టిక్కెట్లు కొనటానికి కారణం— కనీసం కలల్లోనైనా లక్షాధికారులయ్యే అదృష్టం కలిసొస్తుందని!

—సి.వి.రమణ, డెహ్రాడూన్

"అయామ్ వెరీసారీ పల్లవీ-రియల్లీ సారీ" అతని గొంతు ఒణికింది.

"కొంచెం మంచినీళ్ళిస్తావా" పల్లవి లేచింది.

గాజు గ్లాసుతో మంచినీళ్ళందించింది.


చేయి పట్టుకుని ప్రక్కన కూర్చోబెట్టుకున్నాడు. రెండు భుజాలూ పట్టుకొని ఆమె మొహాన్ని తన చెక్కిలికి చేర్చుకుందామనుకున్నాడు. కానీ చెయ్యలేక పోయాడు. ఆమె భుజాల్ని నొక్కి అలాగే వదిలేసేడు.

ఆమె అమాయకమైన మొహాన్ని చూడలేనట్టు కళ్ళు మూసుకున్నాడు. ఆమె మొహాన్ని తొడమీద ఆనించి పడుకోబెట్టు కున్నాడు.

అదురుతున్న ఆమె గుండె చప్పుడు అతని హృదయానికి వినబడుతోంది.

ఆమె చేతిని ఒదల్లేక హృదయానికి అదుముకున్నాడు. పెదాలకు ఆనించి ముద్దు పెట్టుకున్నాడు.

పల్లవికి అత నెందుకో చాలా బాధ పడుతున్నట్టనిపించింది. తనను తాను సముదాయించుకోడానికి అతను చేస్తున్న ప్రయత్నం కూడా అర్థమయింది.




"పల్లవీ నీ జీవితానికి చరణాలనయ్యే అదృష్టం నాకు లేదేమో!" పల్లవి అతని ఒడిలోనించి లేవబోయింది. అతను లేవనివ్వలేదు.

"పడుకో పల్లవీ లేవకు. నేను చెప్పేదంతా పూర్తిగా విను." ఆమె జడ క్రిందకు వ్రేలాడుతోంది పింఛంలా. అతని చేతిలో జాకెట్టు హుక్కులు ఆరూ అవలీలగా వూడిపోయాయి.

నచ్చటి వీపును అతని చెయ్యి వెచ్చగా నిమురుతోంది.

"పద్దెనిమిదేళ్ళ వయసు. నూనూగు మీసాలు వస్తున్నా అమ్మ యింకా పసివాడిననే అనుకుంటున్న సమయం—నా వయసుని మా వంట మనిషి గుర్తించింది. ఆమె బాల్య వితంతువు. చేసిన పనికీ, తిన్న తిండికీ గట్టి పడిపోయిన ఒళ్ళు. ఒక రోజు నాకు బెడ్ కాఫీ పట్టుకొచ్చింది మేడమీదకి. రాత్రి చూసిన సినిమా నర్సల్ని మెలిపెట్టేస్తుంటే-ఎప్పటికోగాని నిద్ర పట్టని బద్ధకం.

కళ్లు తెరిచేటప్పటికి ఆవిడ నాకు బాగా ప్రక్కన కూర్చొని పైట జారవిడిచి నా చేతిని-అలా మొదలయింది నా సెక్స్ జీవితం.

తర వాత రాత్రిళ్ళు నా గదిలోనే పడక. ఆవిడ-కోర్కెలు నేర్పిన పాఠాలో, కొక్కోకమే చదివిందోగాని రోజుకో శృంగార సోపానం ఎక్కించేది. యిద్దరం కలిసి శిఖరాగ్రం చేరుకుని చుట్టూ చూసేసరికి నాకు పరీక్ష తప్పింది. ఆమెకు నెల తప్పింది.

ఎ.ఎమ్.ఐ.యి. చదవమని మద్రాసు పంపించారు. కావల్సినంత డబ్బు. కళ్ళుగానని కామం. పెద్దా చిన్నా భేదం లేదు. దృష్టెప్పుడూ చీర కుచ్చెళ్ళలోనూ, జాకెట్టు లోతుల్లోనూ. ఎదర వున్నది పిచ్చికుక్కా, గజ్జికుక్కా అన్న విచక్షణ లేకుండా వ్యభిచరించేను. రోగాల గురించి తెలియనితనం సగం, నిర్లక్ష్యం సగం. పాతికేళ్ళు వచ్చేసరికి కామశాస్త్రం రాయగల పాండిత్యం సంపాదించాను.

బొంబాయిలో ఉద్యోగమయింది. క్రొత్త మనుషులు, క్రొత్త వాతావరణం. బ్రహ్మచారి— పెద్ద జీతం—ఒడ్డూ పొడుగూ ఆడపిల్లలకు ఎరలయ్యాయి. విసుగులేని శృంగారం, వ్యవధి నివ్వని వ్యభిచారం.... ఒంట్లో సూదులతో పొడుస్తున్నట్టు బాధ వస్తుంటే తప్పని సరై డాక్టర్ దగ్గిరికెళ్ళేను. అన్ని పరీక్షలూ జరిపి జీవితంలో సుఖాలనుభవించాల్సిన రోజులయిపోయాయన్నాడు. వాటి తాలూకు ఫలితాలననుభవించడానికి సిద్ధపడమన్నాడు. నాకీ లోకం మీద ఎక్కడలేని కసీ పుట్టుకొచ్చింది. అందరిమీదా కసి తీర్చుకుందామనుకున్నాను. విజృంభించాను. ఫలితం రోగం మరింత విజృంభించింది. శరీరం రంగు మారిపోడం మొదలు పెట్టింది.

"పెళ్ళి పేరుతో నీ బంగారంలాంటి ఒంటిని, అమాయకమైన నీ భవిష్యత్తునూ పాడుచేస్తే వచ్చే

జన్మంటూ వుంటే నేన్నిజంగా బ్రహ్మరాక్షసినై పుడతాను''

అతని ఒడిలో ఆమె శరీరం చిగురుటాకులా కంపించింది.

''మరి – ఈ యింగిత జ్ఞానం పెళ్ళికి ముందే మయింది?'' ఆక్రోశిస్తున్న ఆమె అణువణువూ అతణ్ణే నిలదీశాయి. అతను జవాబు చెప్పేడు.

''నిజమే. ముందే చెప్పడం దైవత్వం. కానీ పెళ్ళయ్యే వరకూ నీ మీద నాకేవిధమైన అభిమానం లేదు. నా ఆనందంకోసం వినియోగపడిన ఎంతోమంది ఆట బొమ్మలలో నువ్వూ ఒకర్తానివి. కానీ-నీ మెళ్ళో మంగళ సూత్రం కట్టాక నువ్ మనుసిగ్గు బరువుతో తల ఎత్తలేక -నా కళ్ళల్లోకి చూడాలన్న కాంక్షను ఆపుకోలేక తలంబ్రాలు పోస్తూ- నువ్ చూసిన ఆ ప్రేమతో నిండిన చూపు– నాలోని మానవత్వాన్ని తట్టి– నా హృదయాన్ని కుదిపి– నీ గురించి ఆలోచింపజేసింది. నన్ను నమ్ముకొని నా చేత పసుపుతాడు కట్టించుకున్న నా పసిడితల్లికి అన్యాయం చేయకూడదనుకున్నాను. 'పెళ్ళయిందగ్గర్నుంచీ అదే ఆలోచన.

ఇంత చక్కనిదాన్ని తనివితీరా అనుభవించాలన్న తృష్ణకూ, ఏ పాపం ఎరుగని ఈ అమాయకపు ముగ్ధ సౌందర్యాన్ని పాడుచేయకూడదన్న తపనకూ మధ్య జరిగిన పోరాటంలో ఈ కాముకుడి కామం కాలిపోయింది.

''పాడెమీదున్నా నా కోరిక ఒకటే–అది నీ సుఖం''

చివరి మాట అంటుంటే అతని గొంతు గద్గదికమయిపోయింది. కన్నీటితో ఆమె వీపు తడిచింది.

ఆమె కళ్ళు వర్షించడానికశక్తులయి, హృదయం మొద్దుబారిపోయింది.

వాడిన కలవ కాడలా వున్న పల్లవిని పైకి లేపి కూర్చోబెట్టాడు. వేడి పాలను గ్లాసులో పోసి కలిపి ఆమె ప్రక్కన కూర్చొని త్రాగించాడు.

మత్తులోకి జారుకుంటున్న పల్లవిని నిలబెట్టి ''బంగారు పాత్రలోని అమృతాన్ని అందుకోలేని దురదృష్టవంతుణ్ణి'' అనుకుంటూ ఆమెను హృదయానికి హత్తుకుని శిరసును ముద్దాడి మురిపెంగా ఎత్తుకొని పూల శయ్యమీద పడుకో బెట్టాడు. ఉదయం లేచేసరికి అల్లుడుగానీ, అతడు కట్టిన తాళిగాని లేకపోవడం చూసి ఆత్రుతగా వెతుక్కున్నారు.

అతని సూట్‌కేసులో కట్నం తాలూకు సొమ్ము -పల్లవికి పెట్టిన నగలతోపాటు–చిన్న వుత్తరం- గదిలోనే వున్నాయి.

రోజులు బరువుగా దొర్లిపోతున్నాయి.

గది ఒదిలి బయటికిరాని కూతుర్ని నలుగురిలో పడెయ్యడానికి ప్రయత్నంగా ట్రెయినింగ్‌లో చేర్చారు. ఉద్యోగంలోనూ చేర్చారు.

అప్పుడప్పుడు-ఎప్పుడయినా–తన మకరాంక శశాంక మూర్తి ఎలా వున్నాడో అనుకుంటే పాపం అనిపించేది పల్లవికి. తన కామం తీర్చుకోడం కోసం పసిపిల్లవాడి భవిష్యత్తును బలి చేసిన కావమ్మ మీద కోపం వచ్చేది. పాపం ఆవిడ మాత్రం ఏం చేస్తుందిలే–సంఘపు పళ్ళ చక్రం మధ్య బిగింపబడి– కోర్కెల సెగలకు తను మసైపోతూ–యింకో జీవితాన్ని బూడిద చేస్తున్న సంగతి ఆమె వూహకందని విషయం.

ఆ రోజు స్కూలుకి వెళ్లి అటెండెన్స్‌లో సంతకం పెడుతుంటే ''నమస్కారమండీ మేడమ్ గారూ''

''ఎవరమ్మా మీరు?'' గుర్తు పట్టలేక అడిగింది పల్లవి.

''నేనండీ శైలజను. మీరు సర్వీసులోకి వచ్చిన మొదట్లో ఎడివానండి పదవ క్లాసు. నేనూ, సుందరీ, కాత్యాయనీ, బాలామణీ మిమ్మల్ని ఏంజిల్ అనిపిలిచే వాళ్ళం గుర్తులేదండీ?'' ఆ పిల్ల.. మేడమ్‌గారిని చూసి ఆనందపడిపోతుంటే–

''ఔను. మీరు ప్రతిరోజూ నాకు పువ్వులు తెచ్చేవారు కదూ'' అంది పల్లవి.

''అవునండీ, గుర్తుపట్టేరు బాబూ, మేం ఎప్పుడు కలిసినా మీ గురించే చెప్పుకుంటామండీ టీచర్ గారూ'' అంది గలగలా మాట్లాడుతూ.

''చాలా రోజులిక్కలిశాం. యిలా వచ్చేవేం?''

''మా పాపని ఆరులో చేరుద్దామని'' సిగ్గు పడుతూ అంది శైలజ.

''మీ పాపనా?'' ఆశ్చర్యంగా అడిగింది పల్లవి.

''అవునండీ. నాకు పరీక్షలవగానే పెళ్ళయింది. పెళ్ళవగానే పాప పుట్టింది.''

''పాపకెన్నేళ్ళు? అప్పుడే పదో సంవత్సరం వచ్చిందా?''

''యింకో నెలలో తొమ్మిది పూర్తవుతాయండి.''

''ఐ.సీ.'' ఆలోచనలో పడింది పల్లవి.


అంటే తను ఉద్యోగంలో చేరి పదేళ్ళు పూర్తయిందా. యిన్నాళ్ళూ తను ప్రమోదులాగ జీవితాన్ని గడిపేసింది. తండ్రి రెండుమూడు సంబంధాలు తెచ్చినా మగవాళ్ళమీద కలిగిన విరక్తి ఒప్పుకోనివ్వలేదు.

ముప్పయి పూర్తయిపోతున్న తనను–అద్దంలో ప్రతిబింబాన్ని చూసుకుంటే– ఏదీ అనుభవించకుండా నిష్క్రమించనున్న తన యవ్వనం మీద తనకే జాలేసింది. తుమ్మెదవాలని సంపెంగ!

మన్మధ బాణాలు విసరబోయిన సుందర్రావుకి, ప్రేళ్ళను తగిలించి స్పర్శానందాన్ని పొందబోయిన వేణుగోపాలావుకి, చూపుల్తో కాల్చేసే చలపతిరావుకి, శ్లేష సల్లాపాలు చేసే శేషారావుకీ అందరికీ ఒకటే తిరస్కారం. మనిషిని ఆరడుగుల దూరంలో నిలబెట్టే అగ్నిశిఖ.

''గంగాదేవిలాగ ఈవిడకూడా ఏదో శాపవశాత్తూ మన మధ్యకు వచ్చిపడిందోయ్''– తెలుగు మాస్టారి చప్పరింపు.

''ఎవడో ఆ శంతన మహారాజు!''



"యింకెక్కడి శంతన మహారాజా, ఆ గంగమ్మ పిల్లలు కనేవరకైనా చేసింది కాపురం. ఈవిడ కార్యం నాడే పొమ్మందిట ఆ మొగుడు మహారాజుని." వినిపించినా విననట్టే వుంటుంది పల్లవి. అవి తనను గురించి కానట్టే అనుకుంటుంది.

ఆలోచిస్తూనే యిల్లు చేరుకుంది రిక్షాలో. ఇంటికీ, స్కూలుకీ మధ్య నడక దూరమే వుంది. పల్లవికి నడవాలనే వుంటుంది. కాని నడుస్తుంటే దారి పొడుగునా చూపుల బాణాలు-తన సౌందర్యాన్ని ప్రశంసిస్తూ-తన అంగాంగాల్నీ తడిమి చూస్తూ తమకు దక్కని అందాన్ని చూసి ఈర్ష్యపడుతూ-ఎన్నో మదన బాణాలు దూసుకు పోతాయి. అందుకని రిక్షాలోనే వెళ్తుంది యింటికీ, స్కూలుకీ.

యింటికి వెళ్ళేసరికి వసారాలో తండ్రి ఎవరో సాధువుతో వేదాంత చర్చ చేస్తున్నాడు అలవాటుగా.

తల్లీ, నాయనమ్మా కరెంటు షాక్‌వల్ల ఒకేసారి పోడం పల్లవి తండ్రికి పెద్ద షాక్ అయింది. అప్పట్నించి ఇహలోకంమీద విరక్తిని, పరలోకంమీద రక్తిని పెంచుకో సాగాడు.

"తలుపేసుకోమ్మా" పల్లవికి చెప్పి బయటకు నడిచారు వేదాంతులు.

పల్లవి వంటచేసుకొని స్నానం చేసింది. శైలజ గుర్తువచ్చింది. ఆ పిల్ల పాతికేళ్ళకే పెద్ద ఆరిందాలా అయిపోయింది. తను అద్దంలో చూసుకుంది. ఎక్కడి అందం అక్కడే వుండి అందాల రాజుకోసం పడిగాపులు పడి చూస్తున్నాయి.

పెళ్ళి చేసుకున్నవాడు పేషెంటయి పోయాడు.

బాధ్యతను మోయవలసినవాడు వైరాగ్యాన్ని మోస్తున్నాడు.

తను కాటేస్తున్న యవ్వనాన్ని విషం కక్కనివ్వకుండా భరిస్తోంది.

భోజనం కానిచ్చి గదిలో కూర్చొని ఏవేవో పుస్తకాలు చదువుతూ కాలక్షేపం చేసింది.

తండ్రికి తను ఏమీ చూడక్కర్లేదు. బయట్నించి వచ్చేటప్పుడు ఏవో రెండు పళ్లు తెచ్చుకొని తిని బల్లమీద పడుకొంటాడు దండ చేసుకుంటూ.

పడయ్యే టప్పటికి నైట్‌క్వీన్ సువాసనలు, కిటికీలో నించి వెన్నెల మత్తును మోసుకొస్తుంటే కట్టుకున్న చీరకూడా బరువై పల్చని నైటీని వేసుకొని మంచంమీద వాలింది పల్లవి. నైటీలో తను ఎంత అందంగా వుందో! ఎవరైనా చూస్తే పిచ్చెక్కిపోతారు. నవ్వుకుంది పల్లవి.

అడవి గాచిన వెన్నెల-తనకు పిచ్చెక్కకుండా వుంటే అదే పదివేలు. తలగడని గుండెలకు చేర్చుకొని ప్రియా పరిష్వంగాన్ని వూహించుకుంటూ నిద్రగురించి ప్రయత్నం మొదలు పెట్టింది. నిద్రలో ఎవరో ప్రక్కన బరువుగా-కస్తూరి సువాసన-చెవిలో పల్లవీ...పల్లవీ... మృదుమధుర సంగీతాలు, వక్షోజాలమీద ఒత్తిడి -ముద్దుల వేడికి యవ్వన మంతా వెన్నలా కరిగి ఆనంద ప్రవాహం-అబ్బా-కళ్ళు తెరుస్తే మధుర స్వప్నం కరిగిపోతుందేమో-ఏదో రాపిడి-తీయని బాధ-కలకాదు నిజం-కళ్ళు తెరిచింది పల్లవి-మున్నటి చెంపలు-అతను తనను పూర్తిగా ఆక్రమించుకుంటుంటే-జరగబోయే వాస్తవానికి జడిసి-తడారిన గొంతుకతో "రేప్ చేస్తున్నావా" అంది.

"పసిడి తల్లీ యిది రేప్ కాదు శోభనం."

"రాత్రి పంచశరు బారికి జిక్కితి-నీకు దక్కితిన్" అన్న పద్యపాదం గుర్తుకొచ్చింది. మాయా ప్రవరుని ఆహ్వానిస్తున్న వరూధినిని తలచుకొంది. గట్టిగా ప్రతిఘటించలేకపోయింది. ఆమె మొహాన్ని పట్టిన చిరుచెమటల్ని ఒత్తుతూ—

"పల్లవీ...నన్ను గుర్తు పట్టలేదా, నీ మకళాంక శశాంకుణ్ణి...జయంత్‌ని" చెక్కిలిమీద తృప్తినిండిన ముద్దు.

పల్లవికి ఏమీ ఆలోచించాలని లేదు. హాయినిండిన మనసులోకి హాయిని తప్ప యింక దేన్నీ ఆహ్వానించాలని లేదు. అతణ్ణే అనుకొని పడుకుంది. అతని చెయ్యి పల్లవి తలను నిమురుతోంది.

"నిన్ను ఆ రాత్రి వదిలి వెళ్ళినా-నిన్నే వదిలిన నా మనసుకు మిగిలిన వన్నీ తృణప్రాయం అనిపించాయి. రైలెక్కి కూర్చున్నాను కట్టు గుడ్డలతో. ఢిల్లీలో రైలు ఆగిపోయింది. ఎవరో సన్యాసులు ఋషికేష్ వెళ్తున్నారు. వాళ్ళకూడా ఆశ్రమం వరకూ వెళ్ళిపోయాను.

"స్వామీజీ మహరాజ్ మొక్కలకు దోహదం చేస్తున్నారు. వెళ్లి కాళ్ళమీద పడిపోయాను. తనివితీరా ఏడ్చాను. నేను పాపిని స్వామీ అన్నాను. ఆయనేమన్నారో తెలుసా పల్లవీ...ప్రతి సన్యాసికి వెనక కథ వుంటుంది-ప్రతి పాపికి ముందు భవిష్యత్ వుంటుంది అన్నారు. (ఎవ్విరి సెయింట్ హేజె పాస్ట్ అండ్ ఎవ్విరి సిన్నర్ హేజ్ ఫ్యూచర్.) చికిత్స మొదలయింది. పార్వతీదేవి శివుడు కోసం తపసు చేసిన చోటు-పరమ శివుడు కామదహనం చేసిన చోటు-శరీరం మనసు సానపట్టిన వజ్రంలా తయారయ్యాయి. స్వామీజీ తనకూడా అమెరికా, యూరప్ దేశాల పర్యటనకు తీసికెళ్ళారు. న్యూయార్క్‌లో ఆశ్రమం స్థాపించి దాని అభివృద్ధి కోసం కొంతకాలం అక్కడే వుండమన్నారు. స్వదేశం వచ్చాక స్వామీజీ శాంతాశ్రమానికి వస్తూ నన్ను తీసుకు వచ్చారు.

'ఇన్ని చేసినా నిన్నింకా పూర్వ జన్మ వాసనలు బంధిస్తూనే వున్నాయి. కొంతకాలం యింటికి వెళ్ళిరా అని పంపించారు.

"నువ్వు పెళ్ళిచేసుకొని పిల్లా పాపలతో సుఖంగా వుంటే ఆశీర్వదించి పోదామనుకున్నాను. కానీ నువ్వు... మీ నాన్నగారు చెప్పేరు-పార్వతీదేవి తపసుకు నీ తపసు తీసిపోదని. పరమ శివుని కంటే నేను గొప్ప కాదు కదా! ...పల్లవీ...నా పసిడి తల్లీ-యింతకాలం నిన్ను బాధించి ...దుకు ఆ మన్మథునిపై మనిద్దరం కలిసి కసి తీర్చుకుందాం రా". పల్లవి ప్రణయమూర్తిలా నవ్వింది ●

